# గాయత్రీ దీపయజ్ఞము

భారతీయ జీవనవిధానము యజ్ఞమయము. కాని యీనాడు యజ్ఞవిధానము కేవలము ఒక కర్మకాండగా మాత్రమే మిగిలిపోయినది. కర్మ కాండ వెనకాల ఉన్న జ్యోతిర్మయ విజ్ఞానమును పూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ట, పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు "గురుసత్తా" ఆజ్ఞతో గాయత్రీ దీపయజ్ఞముగా అందించారు. కానీ యీ నాడు పరిస్థితులు చిత్రవిచిత్రముగా రూపొందుతున్నాయి. పృధ్వీ గ్రహ చరిత్రలో ఒడుదుడుకులు అనేక సార్లు వచ్చినాయి. వాటిని అనేక యుగములుగా మనము గుర్తిస్తూనే ఉన్నాము. కానీ యీనాటి భౌతికశాస్త్ర పరిజ్ఞానము పృధ్వీ గ్రహమునే కాక సంపూర్ణ మానవజాతిని ఒక క్లిష్టస్థితికి తీసుకుని వచ్చినది. ఇపుడు వేసే ప్రతి అడుగు మానవజాతి భవితవ్యాన్నే మార్చివేస్తుంది. కనుక యీనాటి యుగ పరిస్థితులకు అనుగుణ్యము గా ఆలోచనా సరళిని, జీవిత విధానమును ఈ "గాయత్రీ దీపయజ్ఞములు" గా సంపూర్ణ మానవ జాతికి అందివ్వబడినది.

## పవిత్రీకరణమ్

దేవతల యొక్క ఆశయము పరిపూర్తి నొందుటకు మనుష్యుడు స్వయముగా దేవత్వాన్ని పొందాలి. దేవతా శక్తులకు పవిత్రత అన్నచో పరమ ప్రీతి. శరీరము, మనస్సు, ఆచరణ, మరియు ప్రవర్తన పవిత్రముగా ఉన్న మానవులనే దేవతలు ప్రేమిస్తారు. మనము ప్రేమతో ఆహ్వానించే సూక్ష్మ దేవతా శక్తులు మనపైన పవిత్రత అనే వర్షాన్ని కురిపిస్తున్నట్లు, మనము ధరిస్తున్నట్లుగా భావనచేసుకోవాలి.

ఎడమ చేతిలోనికి నీరు తీసుకొని కుడిచేతితో మూసి, గాయత్రి మంత్రోచ్ఛారణచేసిన తరువాత ఆ నీటిని ఈ క్రింద ఉన్న మంత్రము పఠిస్తూ శిరస్సుమీద, శరీరము మీద చల్లుకొనవలెను.

**ఓం అపవిత్ర: పవిత్రో వా, సర్వావస్థాం గతోఽపివా**
**య:స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యన్తర: శుచి: ॥**
**ఓం పునాతు పుండరీకాక్ష:, పునాతు పుండరీకాక్ష: పునాతు॥**

## శిఖాబంధనమ్

శిఖ యొక్క స్థానమును తాకుతూ గాయత్రి మాత ఈ చిహ్న మాధ్యంగా ఎల్లప్పుడూ సదాలోచనలు ఇచ్చుట స్థాపించ బడుతున్నాయిని భావించుకుంటూ ఈ క్రింది మంత్రమును ఉచ్ఛరించాలి.

**ఓం చిద్రూపిణి మహామాయే దివ్యతేజ: సమన్వితే ।**
**తిష్ఠ దేవి తిష్టదేవి శిఖామధ్యే, తేజోవృద్ధిం కురుష్వమే ॥**

## ప్రాణాయామము

శ్వాసను మందగతితో గంభీరముగా అకర్షించి ఆపుట, మరియు వదిలి పెట్టుట ప్రాణాయామ క్రమములోనికి వస్తుంది. శ్వాసను ఆకర్షించేటప్పుడు ప్రాణశక్తి, మరియు శ్రేష్ఠత్వము శ్వాసద్వారా లోపలికి ఆకర్షింపబడుచున్నట్లుగా భావించాలి. విడిచిపెట్టే సమయంలో మాలోని దుర్గుణములను , దుష్ప్రవృత్తులను, మొదలగు చెడు ఆలోచనలు నిశ్వాసముతో బాటు బయటకు వెడలి పోతున్నట్లుగా భావించాలి. ప్రాణాయామమును ఈ క్రిందిమంత్రములను ఉచ్చరించిన పిదప చేయాలి.

**ఓం భూ: ఓం భువ: ఓం స్వ: ఓం మహ: ఓం జన: ఓం తప:**
**ఓం సత్యమ్ । ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్**
**ఓం ఆపోజ్యోతి రసో ఉ మృతం బ్రహ్మ భూర్భువ: స్వ: ఓమ్ ॥**

## న్యాసము

దీని ప్రయోజనము దేవపూజనలాంటి శ్రేష్ట మైన కార్యములను చేయగల్గుటకై శరీరము యొక్క మహత్వపూర్ణ అవయవాలన్నిటిలోనూ పవిత్రతను ప్రవేశింపచేయుట, మరియు అంతర్ స్ఫూతిని మేల్కొల్పుట.ఎడమ అరచేతిలోనికి నీరు తీసుకుని కుడిచేతి అయిదు వ్రేళ్ళను నీటిలో తడిపి చెప్పబడిన చోట మంత్రోచ్చారణతో బాటు స్పృశించవలెను.

**ఓం వాఙ్మే ఆస్యే ఉ నస్తు । (రెండుపెదవులు)**
**ఓంనసోర్మే ప్రాణో ఉ నస్తు । (రెండుముక్కురంధ్రములు)**
**ఓం అక్ష్ణోర్మే ఛక్షురస్తు । (రెండునేత్రములు)**
**ఓం కర్ణయోర్మే శ్రోత్రమస్తు । (రెండు చెవులు)**
**ఓం బాహ్వోర్మే బలమస్తు । (రెండుచేతులు)**
**ఓం ఊర్వోర్మే ఓజస్తు । (రెండుతొడలు)**

**ఓం అరిష్టానిమేంగాని తనూస్తన్వా మే సహ సంతు ॥**
**(శరీరము అంతటా చల్లుకొనవలెను)**

## పృధ్వీ పూజనమ్

**ఓం పృథ్వి ! త్వయా ధృతా లోకా దేవి, త్వం విష్ణునా ధృతా**
**త్వం చ ధారయ మాం దేవి ! పవిత్రం కురుచాసనమ్ ॥**

ఈ శరీరమును ఇచ్చిన భూమాత కు నేను కృతజ్ఞుడను/ కృతజ్ఞురాలను అని నమస్కారమును చేసుకోవాలి.

## చందన ధారణమ్

మస్తిష్కామును శాంతముగా, శీతలముగా, మరియు సుగంధభరితముగా ఉంచవలసిన ఆవశ్యకతను చందన ధారణ నిర్వర్తిస్తుంది. అంతరంగము నందలి సద్భావనల సుగంధము, తనకు, పరులకు, ఉల్లాసమును కలుగజేస్తుంది.

కుడిచేతి ఉంగరపు వ్రేలితో చందనము తీసుకొని స్వయముగా తమ నుదుట ను ధరించవలెను.

**ఓం చందనస్య మహత్పుణ్యం, పవిత్రం పాపనాశనం,**
**ఆపదాం హరతే నిత్యం, లక్ష్మీస్తిష్ఠతి సర్వదా ॥**

## రక్షాసూత్రమ్

ఇది వరించే సూత్రము. ఆచార్యుని నిర్దేశముతో, ప్రతినిధుల ద్వారా ఈ సూత్రధారణ చేయించాలి. పురుషులు, కన్యలు, కుడిచేతికి, మహిళలు ఎడమ చేతికి ధరించాలి. సూత్రము ధరియించు నప్పుడు పిడికిలి బిగించి ఉంచాలి. రెండవ చేయి శిరస్సున పై ఉంచుకోవాలి. పుణ్యకార్యముల కొరకు వ్రత శీలురై బాధ్యతలను స్వీకరిస్తున్నామని భావించుకోవాలి.

**ఓం వ్రతేన దీక్షామాప్నోతి, దీక్షయాఽ ఽ ప్నోతి దక్షిణమ్**
**దక్షిణా శ్రద్ధామాప్నోతి, శ్రద్ధయా సత్యమావ్యతే ॥**

## గురు వందనము

సాధకునికి మార్గదర్శనం చేసే గురువు, పరమాత్మ యొక్క దివ్య శక్తి యొక్క అంశము. సద్గురు రూపములో నున్న పరమా పూజ్య గురుదేవులు మరియు వందనీయ మాతాజీని అభినందిస్తూ గాయత్రీ దీపయజ్ఞ సాఫల్యమునకై గురు ఆహ్వానము క్రింద మంత్రోచ్చారణ చేయవలెను.

**గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర: ।**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమ:**
**అఖంణ్డ మంణ్డలాకారం వ్యాప్తం యేన చరాచరమ్**
**తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురువేనమ: ॥**

## కలశ ప్రార్ధన

తరువాత ఈ క్రింది మంత్రములను చదువుతూ చేతుల జోడించి, కలశములో ఆవాహన చేసిన దేవతలను స్తుతించాలి.

**ఓం కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్రః సమాశ్రితః ।**
**మూలే తత్ర స్థితో బ్రహ్మ, మధ్యే మాతృగణాః స్మృతః ॥**
**కుక్షౌ తు సాగరాః సర్వే, సప్తద్వీపా వసుంధరా**
**ఋగ్వేదోఽథ యజుర్వేద:, సామవేదోహ్య ధర్వణః ॥**
**అంగైశ్చ సహితాః సర్వే, కలశంతు సమాశ్రితాః**
**అత్ర గాయత్రీ సావిత్రీ, శాంతి పుష్టి కరీ సదా ॥**
**త్వయి తిష్ఠన్తి భూతాని, త్వయి ప్రాణాః ప్రతిష్ఠితాః**
**శివంః స్వయం త్వమేవాసి, విష్ణుస్త్వంచ ప్రజాపతిః ॥**
**ఆదిత్యాః వసవో రుద్రా, విశ్వేదేవా: సపైతృకా :**
**త్వయి తిష్ఠన్తి సర్వేఽపి యత: కామఫల ప్రదా: ॥**
**త్వత్ప్రసాదాదిమం యజ్ఞం, కర్తుమీహే జలోద్భవ:**
**సాన్నిధ్యం కురుమే దేవ ! ప్రసన్నోభవ సర్వదా ॥**

## సర్వదేవపూజనమ్

**ఓం సర్వేభ్యోదేవేభ్యోనమ:ఆవాహయామి,స్థాపయామి,పూజయామి, జలం, గంధం, అక్షతాం, పుష్పం, ధూపం, దీపం నైవేద్యం సమర్పయామి.**

## సర్వదేవ నమస్కారః

ఓం సిద్ధి బుద్ధి సహితాయ, శ్రీమన్మహాగణాధిపతయే నమ: ।
ఓం లక్ష్మీ నారాయణాభ్యాం నమ: ।
ఓం ఉమా మహేశ్వరాభ్యాం నమ: ।
ఓం వాణీ హిరణ్యగర్భాభ్యాం నమ: ।
ఓం శచీ పురందరాభ్యాం నమ: ।
ఓం మాతా పితృచరణకమలేభ్యో నమ: ।
ఓం కులదేవతాభ్యో నమ: ।
ఓం ఇష్టదేవతాభ్యో నమ: ।
ఓం గ్రామ దేవతాభ్యో నమ: :
ఓం స్థాన దేవతాభ్యో నమ: ।
ఓం వాస్తు దేవతాభ్యో నమ: ।
ఓం సర్వేభో దేవేభ్యో నమ: ।
ఓం సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో నమ:
ఓం సర్వేభ్యోస్తీర్థేభ్యో నమ: ।
ఓం ఏతత్కర్మ ప్రధాన, శ్రీ గాయత్రీ దేవ్యైనమ: ॥
**ఓం పుణ్యం పుణ్యాహం దీర్ఘమాయురస్తు ॥**

## స్వస్తి వాచనము

**ఓం గణానాం త్వా గణపతి గ్వ్ం హవామహే, ప్రియాణాం త్వా ప్రియపతిగ్‌హవామహే,నిధీనాంత్వా నిధిపతిగ్వ్ం హవామహే, వసోమమ అహమాజాని గర్భధమాత్వ మాజాసి గర్భధమ్ ॥**

**ఓం స్వస్తినఉ ఇంద్రోవృద్ధశ్రవా:, స్వస్తి న: పుషా విశ్వవేదా: ।**
**స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమి:, స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥**

**ఓం పయ: పృథ్వీవ్యాం పయఉ ఓషధీషు, పయో దివ్యన్తరిక్షే పయోధా: పయస్వతీ: ప్రదిశ: సన్తు మహ్యామ్ ॥**
**ఓం విష్ణో రరాట్‌మసి విష్ణో:, శ్నప్త్రే స్థో విష్ణో:, సూర్యసి విష్ణోర్ధ్రువోఽసి, వైష్ణవమసి విష్ణవే త్వా॥**

**ఓం అగ్నిర్దేవతా వాతోదేవాతా, సూర్యోదేవతా చంద్రమా దేవతా, వసవోదేవతా, రుద్రాదేవాతా, అదిత్యాదేవతా మరుతోదేవతా, విశ్వేదేవా దేవతా, బృహస్పతిర్దేవతేంద్రో దేవాతా, వరుణో దేవాతా ॥**

**ఓం ద్యౌ: శాన్తిరంతరిక్షగ్వ్ం శాన్తి:, పృథివీ శాన్తిరాప: శాన్తి రోషధయ: శాన్తి: వనస్పతయ: శాన్తిర్విశ్వేదేవా:, శాన్తిర్బ్రహ్మ శాన్తి:, సర్వగ్వ్ం శాన్తి, శాన్తిరేవ శాన్తి:, సా మా శాన్తి రేధి ॥**

**ఓం విశ్వాని దేవ సవితుర్దురితాని పరాసువ । యద్భద్రం తన్న ఆసువ. ఓం శాంతి: । శాంతి: !శాంతి: ! శాంతి: ! శాంతి: !!! సర్వారిష్టసుశాన్తిర్భవతు. ॥**

## అగ్ని స్థాపనమ్

దీపములు, అగరవత్తులు వెలిగిస్తూ అగ్నిని ఈ విధముగా ప్రార్థించాలి. మాకు వెలుగును ప్రసాదించుము. మేము వెలుగుతో నిండునట్లు నీవు మమ్ము అనుగ్రహింపుము. మేము నీవలే ఊర్ధ్వ ముఖముగా పయనించునట్లు అనుగ్రహింపుము. మాలోని సుగంధమును నలువైపులా ప్రసరింపచేయు శక్తిని, సామర్థ్యమును ప్రసాదించుము. అని అగ్నిని ప్రార్థించవలెను.

**ఓం భూర్భువ: స్వర్ద్యౌరివభూమ్నా, పృథ్వీవరిమ్ణా, తస్యాస్తే పృథ్వీ దేవయజని,పృష్ఠేఽగ్ని మన్నాద మన్నాద్యాయాదధే, అగ్నిందూతం పురోదధే, హవ్యావాహ ముపబ్రువే, దేవాంఽ ఆసాదయాదిహ, ఓం అగ్నయే నమ:, ఆవాహయామి, స్థాపయామి, ధాయామి.**

**గంధ,పుష్ప,ధూప,దీప, నైవేద్యం సమర్పయామి.॥**

## గాయత్రీ స్తవనమ్

గాయత్రీ స్తుతిలో, 12 మంత్రములలో ఈ మంత్రాధిష్ఠాన దేవత. యజ్ఞపురుషుడు, సవితా దేవతను గురించి ప్రార్థన ఉన్నది. అందుపస్థితుడైన యజ్ఞబ్రహ్మకు అభినందన, అభివందన యిది. అందరూ చేతులు జోడించి, స్తుతిలోని మూల భావనను అర్థంచేసుకొని, అందరూ స్తుతించాలి. వరింప దగిన సవితా దేవత మమ్ములను పవిత్రులను జేయుగాక అని భావిస్తూ ఆ పవిత్రత యొక్క సంచారంతో పులకిస్తూ స్తోత్రము చేయాలి.

యన్మండల దీప్తికరం విశాలం, రత్నప్రభం తీవ్రమనాది రూపమ్
దారిద్ర్య దు:ఖక్షయకారణం చ, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 1

యన్మడలం దైవగణై: సుపూజితం, విప్రై:సుత్తం మానవ ముక్తికోవిదమ్

తం దేవదేవం ప్రణమామి భర్గమ్, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 2

యన్మండలం జ్ఞానఘనత్వగమ్యం, త్రైలోక్య పూజ్యం త్రిగుణాత్మ రూపమ్
సమస్త తేజోమయ దివ్యరూపం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 3

యన్మడలం గూఢమతి ప్రబోధం, ధర్మస్య వృద్ధిం కురుతే జనానామ్
యత్ సర్వ పాపక్షయకారణం చ, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 4

యన్మలం వ్యాధి వినాశదక్షం, యదృగ్ యజు: సామసు సంప్రగీతమ్
ప్రకాశితం యేన చ భూర్భువ: స్వ:, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 5

యన్మండలం వేదవిదో వదన్తి, గాయన్తి యచ్చారణ సిద్ధసంఘా:
యద్యోగినో యోగజుషాం చ సంఘా:, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 6

యన్మండలం సర్వజనేషు పూజితం, జ్యోతిశ్చ కుర్యాదిహ మర్త్యలోకే
యత్కాల కాలాదిమనాదిరూపం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 7

యన్మండలం విష్ణుచతుర్ముఖాస్యం, యదక్షరం పాపహరం జనానామ్
యత్కాలకల్పక్షయకారణ చ, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 8

యన్మండలం విశ్వసృజాం ప్రసిద్ధం, ఉత్పత్తి రక్షా ప్రళయ ప్రగల్భామ్
యస్మిన్ జగత్ సంహరత్ఉఖిలం చ, పునాతుమాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 9

యన్మండలం సర్వగతస్య విష్ణో:, ఆత్మాపరంధామ విశుద్ధతత్వమ్
సూక్ష్మాతిగైర్యోగపథానుగమ్యం, పునాతుమాం తత్సవితుర్వరేణ్యమ్ ॥ 10

యన్మడలం బ్రహ్మవిదోవదన్తి, గాయన్తి యచ్చారణ సిద్ధసంఘా :

**యన్మండలం వేదవిద: స్మరన్తి, పునాతుమాం తత్సవితుర్వరేణ్యమ్ ॥** 11

**యన్మండలం వేద విదోపగీతం, యద్యోగినాం యోగపథానుగమ్యమ్**
**తత్సర్వవేదం ప్రణమామి దివ్యం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్ ॥** 12

## గాయత్రీ మంత్రోచ్చారణము.

దీపయజ్ఞము చేయునపుడు రెండుచేతులు జోడించి గాయత్రి మంత్రమును 24,లేక 51, 108 సార్లు ఏక స్వరముతో అందరూ ఉచ్ఛరించాలి.

**ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వ రేణ్యం భర్గో దేవస్య**
**ధీమహి ధియో యోన: ప్రచోదయాత్ ।**

## పూర్ణాహుతి

(నేను సంకల్పించిన పనిని పూర్తిచేసేవరకూ ఆ కార్యక్రమాలను ఆపను. వదిలిపెట్టను.) స్రువలో వక్క, లేక కొబ్బరి చిప్పలో నేతితో పూర్ణాహుతిగా యజ్ఞకుండములో వేయవలను.

**ఓం పూర్ణమద: పూర్ణమిదం, పూర్ణాత్ పూర్ణముదచ్యతే**
**పూర్ణస్య పూర్ణమాదాయ, పూర్ణవేవావశిష్యతే ॥**
**ఓంపూర్ణాదర్వి పరాపత సుపూర్ణా పునరాపత**
**వస్నేవ విక్రీణావహా, ఇషమూర్జ గ్వ్ం శతక్రతో స్వాహా ।**
**ఓం సర్వం వై పూర్ణగ్వ్ం స్వాహా ।**

## నీరాజనమ్ - ఆరతి

ఈ క్రింది మంత్రములను చదువుతూ ఆరతిని ఇవ్వాలి.

(1) **ఓం యం బ్రహ్మా వేదాన్తవిదో వదంన్తి**
**పరమం ప్రధానం పురుషం తథాన్యే ।**

**విశ్వోద్గతే: కారణమీశ్వరం వా, తస్మై నమో విఘ్నవినాశనాయ ॥**

**(2) ఓం యం బ్రహ్మావరుణేన్ద్రరుద్రమరుత:, స్తున్వన్తి దివ్యై: స్తవై:**
**వేదై: సాంగపదక్రమోపనిషదై:, గాయంతి యం సామగా: ॥**

**(3) ఓం ధ్యానావస్థితఽతద్గతేన మనసా, పశ్యన్తి యం యోగినో ।**
**యస్యాన్తం న విధు: సురాసురగణా:, దేవాయ తస్మై నమ: ।**

## జ్యోతి: ఉపస్థానమ్

దీపయజ్ఞము చేయునపుడు అగ్నికి బదులుగా దీపముపై చేతులు ఉంచి వేడి చేసుకోవాలి.

**ఓం తనూపాఅగ్నేఽసి, తన్వం మే పాహి ।**
**ఓం ఆయుర్దాఅగ్నేఽసి ఆయుర్మేమే దేహి ।**
**ఓం వర్చోదా అగ్నేఽసి, వర్చో మే పాహి ।**
**ఓం అగ్నే యన్మే తన్వాఽ ఊనన్తన్మ అపృణ ।**
**ఓం మేధాంమేదేవా:, సవితా అదధాతు ।**
**ఓం మేధాం మే దేవీ, సరస్వతీ అదధాతు ।**
**ఓం మేధాం మే అశ్వినౌ, దేవావాధత్తాం, పుష్కరస్రజౌ ॥**

## భస్మధారణము

**ఓం త్ర్యాయుషం జమదగ్నే రితిలలాటే ।**
**ఓం కశ్యపస్య త్ర్యాయుషమితి గ్రీవాయామ్ ।**
**ఓం యద్దేవేషు త్ర్యాయుషమితి దక్షిణబాహుమూలే ।**
**ఓం తన్నో అస్తు త్ర్యాయుషమితి హృది ।**

## సాష్టాంగ నమస్కారము

సర్వవ్యాపకుడైన విరాట్ బ్రహ్మను, విశ్వబ్రహ్మాండమును, భగవానుని దృశ్య రూపముగా గ్రహించి, శ్రీరామ మయం జగత్సర్వం అని తెలుసుకోవాలి. నమస్కరించాలి.

**ఓం నమోఽ స్త్వనన్తాయ సహస్రమూర్తయే,**
**సహస్రపాదాక్షి శిరోరుబాహవే**
**సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే,**
**సహస్రకోటీ యుగధారిణే నమ: ॥**

## శుభకామన

అందరూ సుఖ,సంతోషలతో ఉండాలి అని ఆ యజ్ఞ భగవానుని కోరుకుంటూ

**స్వస్తి ప్రజాభ్యం పరిపాలయన్తాం,న్యాయేన మార్గేణ మహీం మహీశా:**
**గోబ్రాహ్మణేభ్యో: శుభమస్తు నిత్యం, లోకా: సమస్తా: సుఖినోభవంతు ॥**
**సర్వే భవన్తు సుఖిన:, సర్వేసన్తు నిరామయా: ।**
**సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దు:ఖమాప్నుయాత్ ॥**
**శ్రద్ధాం మేధాం యశ: ప్రజ్ఞాం, విద్యాం, పుష్టిం శ్రియమ్‌బలమ్**
**తేజ ఆయుష్యమారోగ్యం, దేహిమే హవ్యవాహన ॥**

## శాంతి-అభిషించనమ్

వేదిక మీద ఉన్న జల కలశములోని నీరు పుష్పములతో అందరిపైన చల్లాలి.

**ఓం ద్యౌ: శాన్తిరంతరిక్షగ్వం శాన్తి:, పృథివీ శాన్తిరాప:,**
**శాన్తి రోషధయ: శాన్తి: వనస్పతయ: శాన్తిర్విశ్వేదేవా:,**
**శాన్తిర్బ్రహ్మ శాన్తి:, సర్వగ్వం శాన్తి, శాన్తిరేవ శాన్తి:, సా మా శాన్తి రేధి ॥**
**ఓం శాన్తి :, । శాన్తి:, ! శాన్తి:, ! శాన్తి:, ! శాన్తి:, । సర్వారిష్ట సుశాన్తిర్భవతు.॥**

## సూర్యార్ఘ్యదానము

జపము పూర్తి అయిన పిదప పూజా వేదిక మీద ఉంచబడిన చిన్న కలశంలో ఉన్న జలమును సూర్యుని దిశలో అర్ఘ్య రూపేణా ఈ క్రింది మంత్రములను ఉచ్ఛరిస్తూ జలమును సూర్య దేవునకు అర్పించాలి.

**ఓం సూర్యదేవ ! సహస్రాంశో, తేజోరాశే జగత్పతే ।**
**అనుకంపయ మాం భక్త్యా గృహాణార్ఘ్యం దివాకర ॥**

నీరు ఆత్మబలమునకు ప్రతీకమని, సూర్యుడు విరాట్ బ్రహ్మకు చిహ్నమని, మరియు మన యొక్క శక్తి సంపదలు సమిష్టికై సమర్పింపబడి విసర్జింపబడుతున్నాయని భావించవలెను.

## విసర్జనమ్ (ఉద్వాసన)

**ఓం గచ్ఛత్వం భగవన్నగ్నే, స్వస్థానే కుండమధ్యత:**
**హుత మాదాయ దేవేభ్య:, శ్రీఘ్రం దేహి ప్రసీద మే ॥**
**గచ్ఛ-గచ్ఛ సురశ్రేష్ఠ, స్వస్థానే పరమేశ్వర !**
**యత్ర బ్రహ్మాదయో దేవా:, తత్ర గచ్ఛ హుతాశన !**
**యాన్తు దేవగణా: సర్వే, పూజమాదాయ మామకీమ్ ఇష్టకామ సమృద్ధ్యర్థం,**
**పునరా గమనాయచ.**

--------------------------------- Swasti ---------------------------------------------

D.T.P done by Our volunteer Smt. B.Sarojini Devi